


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 09-10-2025 పేజీలు : 7

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

గ్రేడ్ ఏ రకానికి రూ.2389
కామన్ రకానికి రూ.2369
ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై
సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్నసిరిసిల్ల, అక్టోబర్ -08 (ప్రజా జ్యోతి ):
వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025-26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు.

మిగతా 6లో...




# బీసీ రిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠ

- హైకోర్టు తీర్పు వాయిదా, స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికలకు తెర

కరీంనగర్, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల దశలో కీలకంగా మారిన ఈ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు నేటికే వెలువడుతుందన్న అంచనాలు ఉన్నప్పటికీ, విచారణను నేటికి వాయిదా వేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

మిగతా 4లో...




## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

చింతకుంట శాంతినగర్ లో కార్డెన్ సెర్చ్
పత్రాలు లేని 105 వాహనాలు స్వాధీనం
అడిషనల్ డీసీపీ వెంకటరమణ

కరీంనగర్ క్రైం,అక్టోబర్ 08,ప్రజాజ్యోతి:శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు.బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట శాంతినగర్, వినాయక నగర్ లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.పత్రాలు సరిగా లేని 77 ద్విచక్ర వాహనాలు,27 ఆటోలు,ఒక ట్రక్కు మొత్తం 105 వాహనాలను పోలీసులు స్వాధీనం పరుచుకున్నారు

మిగతా 2లో...

# ప్రాంతీయ ఆసుపత్రిలో 20 ఆపరేషన్లు విజయవంతం

**- వైద్యులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందన**



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో 24 గంటల్లో వివిధ 20 రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేయడం పట్ల వైద్యులను, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని విప్ సూచించారు. ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులకు, ఇతర సిబ్బంది, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్యకు విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు వెంటనే విడుదల చేయాలి



**జమ్మికుంట, అక్టోబర్08 ( ప్రజాజ్యోతి ):** బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న తమ షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తల్లిదండ్రులు కలిసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హుజూరాబాద్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు రాకపోవడంతో తమ పిల్లల విద్య ప్రశ్నార్థకంగా మారిందని తల్లిదండ్రులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. జమ్మికుంటలోని మాస్టర్స్, ఎస్.వి. హైస్కూల్, విద్యుదయ హైస్కూల్, న్యూ మిలీనియం హైస్కూల్ మరియు హుజూరాబాద్లోని మాంటిస్సోరి, టెట్రా హైస్కూల్స్ యాజమాన్యాలు తమ పిల్లలను స్కూళ్లకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజులు పెండింగ్లో ఉండటం వల్ల బుక్స్, భోజనం ఖర్చులు తమకు భారంగా మారాయని, అప్పులు చేసి పిల్లలకు భోజనం పెడుతున్నామని స్కూల్ యాజమాన్యాలు చెబుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో దసరా సెలవుల అనంతరం తమ పిల్లలను కనీసం స్కూల్ ఆవరణలోకి కూడా అనుమతించడం లేదని, దీంతో తమ పిల్లల చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. తమ షెడ్యూల్డ్ కులాల పిల్లల విద్య భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఫీజు బిల్లులను పెండింగ్లో ఉంచకుండా త్వరగా విడుదల చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే, విద్యార్థులతో సహా ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడానికి వెనకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పేరిట దర్శనాలు నిలపవద్దు

**బీజేపీ నేతలు ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాండ్లు,గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి,కట్కం శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ పాల్గొన్నారు.



# నిర్విఘ్నంగా మై వేములవాడ ట్రస్ట్ సేవలు



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టుఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన సేవలు 1629 రోజుకు చేరుకున్నాయి. బుధవారం రోజున లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాతలుగా నేరేడుకొమ్మ మంగమ్మ, కుటుంబ సభ్యులు, నూక సంతోష్ కుమార్ మౌనిక దంపతులు, శాశ్వత దాతలు జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామదుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ సహకారంతో అన్నదానం చేసినట్లు తెలిపారు. అన్నదానానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, సగ్గు రాహుల్, పిన్నింటి హనుమాండ్లు,నేరేడుకొమ్మ మంగమ్మ, నేరేడుకొమ్మ సత్యనారాయణ, నేరేడుకొమ్మ ప్రదీప్, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన ఏ.ఓ. భాస్కర్

**-రైతులు ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలి**



**ధర్మారం, అక్టోబర్8(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని రైతులు వానకాలం పంటలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.భాస్కర్ కోరారు. దొంగతుర్తి,కిలావనపర్తి, మేడారం, శాయంపేట, బొమ్మరెడ్డిపల్లి గ్రామాల్లో జరుగుతున్న వానకాలం పంటల నమోదు ప్రక్రియ ను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రైతు సోదరులు తాము పండించే పంటలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు. ఆన్లైన్ లో పంటల నమోదు ద్వారా రైతు ప్రభుత్వ మద్దతు ధరకి రైతులు పంటను అమ్ముకోవచ్చు అన్నారు. పంటలను ఆన్లైన్ లో నమోదు చేసుకొని వారి పంటలను మద్దతు ధర కి అమ్మడానికి అవకాశం ఉండదు. ఈ నెల 20 తేదీ లోపు వానకాలం పంటలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలనీ కోరారు.

# బాధిత కుటుంబాలనుబీఆర్ఎస్ నేత చెల్మెడ పరామర్శ



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):** ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలనువేములవాడ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ నరసింహారావు బుధవారం పరామర్శించారు. వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మొగిలి దేవరాజు తల్లి ముత్తవ్వ, మొగిలి లక్ష్మణ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏస పరశురామ్ తల్లి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు మధు సీనియర్ నాయకులు ఏస తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుమన్, అంజి, దేవరాజు, అనిల్, నారాయణ, నాగరాజు,మొగిలి ప్రశాంత్, సాయి, అజయ్ తదితరులు ఉన్నారు.

# మాట ఇస్తే తప్పని మంత్రి శ్రీధర్ బాబు

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోలు శివ**



**మంథని, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):**
ప్రజలకు మాట ఇస్తే తప్పని మహానేత మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలు శివ అన్నారు. ముదిరాజ్ సంఘం భవనం కోసం నిధులు మంజూరు చేయగా మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలో పోలు శివ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయగా సంఘాల నాయకులు నిధులు సరిపోవని మరిన్ని నిధులు కావాలని మంత్రిని కోరగా 20 లక్షలు రూపాయల నిధులు ముదిరాజ్ సంఘానికి ఫంక్షన్ హాల్ కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కు ముదిరాజ్ సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

**చింతకుంట శాంతినగర్ లో కార్డెన్ సెర్చ్**

**పత్రాలు లేని 105 వాహనాలు స్వాధీనం**

**అడిషనల్ డిసీపీ వెంకటరమణ**






**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 08,ప్రజాజ్యోతి:** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని కరీంనగర్ అడిషనల్ డిసీపీ వెంకటరమణ అన్నారు.బుధవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతకుంట శాంతినగర్, వినాయక నగర్ లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు.పత్రాలు సరిగా లేని 77 ద్విచక్ర వాహనాలు,27 ఆటోలు,ఒక ట్రక్కు మొత్తం 105 వాహనాలను పోలీసులు స్వాధీనం పరుచుకున్నారు,ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు చింతకుంట,శాంతినగర్ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు, ప్రజలు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను రహస్యంగా నిలువచేసే అవకాశం ఉన్నందున్న ఇళ్లలో తనిఖీలు చేస్తున్నట్లు,కొత్త వ్యక్తులు అద్దెకు వచ్చినప్పుడు వారి పూర్తి వివరాలను తెలుసుకొని అద్దెకు ఇవ్వాలని సూచించారు.గ్రామాల్లో అనుకొకుండా జరిగే సంఘటనలు శాంతి భద్రతలకు సంబంధించినవి, అత్యవసర పరిస్థితిలలో వెంటనే సమీప పోలీసు స్టేషన్లకు లేదా 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు.ఆన్ లైన్ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ ఖాతా వివరాల కోసం వచ్చే కాల్స్ ఈమెయిల్స్ కు స్పందించ వద్దని,ఏ బ్యాంకు సిబ్బంది అయిన కార్డు నెంబర్, పిన్,ఓటిపి,సీవీవీ వివరాలను ఎప్పుడూ వారు అడిగే అవకాశం లేదని వివరించారు.ఒకవేళ ఎవరైనా అడిగితే వారు సైబర్ నేరగాళ్లని గుర్తించాలని అన్నారు,స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి యాజమాని పత్రాలు తెచ్చినట్లుయితే వారికి వాహనాలను అప్పగిస్తామని డీసీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలోకరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్,కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్,సిఐలు ప్రదీప్ కుమార్,సాధన్ కుమార్ ,ఎస్ఐ సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు,

# పూసల సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):**
మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు కేటాయించినందుకు మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి శ్రీధర్ బాబు పాలాభిషేకం చేసిన సందర్భంగా రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత ఒక శ్రీధర్ బాబుకి దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి, ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి, మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య, కోశాధికారి కావేటి శ్రీనివాస్, కార్యదర్శి చేని రవి, గుంటుపల్లి సతీష్, కావేటి పెద్ద సమ్మయ్య, కావేటి సారయ్య, కావేటి రాంబాబు, ముద్ర కోలా రమేష్ లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లో మహిళా పోలీసులు





**ఇల్లందకుంట,అక్టోబర్08 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మహిళా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ బుధవారం సాయంత్రం నిర్వహించారు. కరీంనగర్ కమిషనర్ గౌస్ అలం ఆదేశాల మేరకు "సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్ నారీ శక్తి" కార్యక్రమం భాగంగా విస్తృత స్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్రవాహనాలను ఆపి వారికి బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీలు చేశారు. పాటించకపోయినా, సరైన పత్రాలు లేకున్నా, మైనర్ల కి వాహనాలు ఇచ్చిన లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాపారవేత్త ప్రోత్సాహకం



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):**
చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త గంప ఆంజనేయులు సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ చైర్మన్ విష్ణు జగతి ఆదేశానుసారం ఆ సంస్థ కోశాధికారి గంప ఆంజనేయులు విద్యార్థులకు క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ నెట్ తో పాటు ఇతర క్రీడ సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు క్రీడా కిట్లను అందజేసిన శ్రేయోభిలాషి సేవా ట్రస్టు చైర్మన్, కోశాధికారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూపతి, మహేష్ రామచంద్రం, శైలజ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి,గ్రామ నాయకులు లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్, డాక్టర్ సత్యనారాయణ, అంబాల దాసు, గంప కైలాసం, గంప శ్రీనివాస్, గంప నరేష్,బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె రవిచంద్రన్**




**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో బుధవారం మున్సిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సీ%శీ%గ్ కార్మికుల ముఖ్య సమావేశం గుమ్మి పుల్లయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిచంద్రన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు. ప్రమాదభిమా 25 లక్షలు ఇవ్వాలని, ఐడి కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, వారంలో ఒక రోజు పూర్తి రోజు సెలవు ఇవ్వాలని పేర్కొన్నారు. పండగ సెలవులు ఇవ్వాలని, వాహనాలకు అన్నింటికీ ఇన్సూరెన్స్ లు చేపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం, కళ్ళేపెల్లి నర్సయ్య, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై తొలగని ఉత్కంఠ

## - హైకోర్టు తీర్పు వాయిదా, స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికలకు తెర

**కరీంనగర్, అక్టోబర్ 08, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల దశలో కీలకంగా మారిన ఈ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు నేటికే వెలువడుతుందన్న అంచనాలు ఉన్నప్పటికీ, విచారణను నేటికి వాయిదా వేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

**హైకోర్టు విచారణ - మరోసారి వాయిదా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై వాదనలు విన్న సీజే జస్టిస్ ఏకే సింగ్ ధర్మాసనం, నేడు మధ్యాహ్నం 2.15 గంటలకు విచారణ జరుగుతుందని తెలిపినా, చివరికి వాయిదా వేసింది. ఫలితంగా, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ కొనసాగుతుందా? లేక కోర్టు తీర్పు కొత్త మార్పులు తెస్తుందా? అన్న ప్రశ్నలు ఎగిసిపడుతున్నాయి.

**ఎలక్షన్ కమిషన్ సన్నాహాలు:** హైకోర్టులో కేసు నడుస్తున్నా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం షెడ్యూల్ ప్రకారమే ముందుకు వెళ్తోంది. ఈ నెల 9వ తేదీ ఉదయం 10:30 గంటలకు తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 9 నుండి 11 వరకు కొనసాగుతుంది. పోలింగ్ అక్టోబర్ 23న, ఓట్ల లెక్కింపు నవంబర్ 11న జరగనుంది.

ఈ ప్రక్రియలో ఆలస్యం చేయకూడదని ఎన్నికల సంఘం ఇప్పటికే సన్నాహాలు పూర్తి చేసింది. జిల్లా కేంద్రాల నుండి గ్రామ స్థాయి వరకు అధికార యంత్రాంగం నామినేషన్ల స్వీకరణకు సిద్ధంగా ఉంది.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎన్నికల హీట్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తొలి విడతలోనే పెద్ద ఎత్తున ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 311 ఎంపీటీసీ, 30 జెడ్పీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ వెలువడనుంది. కరీంనగర్ జిల్లా: హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు మొదలయ్యాయి. జగిత్యాల జిల్లా: బీర్పూర్, రాయికల్, సారంగాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్పల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మేడిపల్లి మండలాల్లో 108 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. పెద్దపల్లి జిల్లా: రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల్లోని అంతర్గాం, పాలకుర్తి, మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, ధర్మారం మండలాల్లో 7 జెడ్పీటీసీ, 68 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా: బోయినపల్లి, చందుర్తి, రుద్రంగి, ఇల్లంతకుంట, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, కొనరావుపేట మండలాల్లో 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తారు.

**నేతల్లో తహతహ:** స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణ ప్రజలకే కాకుండా, రాజకీయ నాయకులకు కూడా ప్రతిష్టాత్మకంగా మారాయి. గ్రామ, మండల స్థాయిల్లో శక్తి పరీక్షగా నిలిచే ఈ ఎన్నికల్లో గెలుపు సాధిస్తే, భవిష్యత్తు అసెంబ్లీ ఎన్నికలకు బలం దొరుకుతుందని భావిస్తున్నారు. దాంతో పలు పార్టీల నేతలు ఇప్పటికే బూత్ స్థాయిలో వ్యూహరచన మొదలు పెట్టారు. ప్రత్యేకంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల తీర్పు తుది దశలో ఉండటంతో, ఏ పార్టీకి అనుకూలంగా మారుతుందో అన్నది అన్ని వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

**ప్రజల్లో ఉత్కంఠ:** కోర్టు తీర్పు ఆలస్యం కావడంతో సాధారణ ప్రజల్లో కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. "రిజర్వేషన్లు ఎలా ఉంటాయి?", "మన గ్రామం నుండి ఎవరు పోటీ చేస్తారు?", "పార్టీలు చివరికి ఎవరిని దింపుతాయి?" అన్న ఆసక్తికరమైన చర్చలు ప్రతి టీ దుకాణం దగ్గర వినిపిస్తున్నాయి.

**తుది మాట:** ఒకవైపు హైకోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తున్న రాష్ట్రం, మరోవైపు ఎన్నికల కమిషన్ ముందుకు సాగిస్తున్న షెడ్యూల్ –

ఈ రెండూ కలగలిపి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వేడిని మరింత పెంచేశాయి. తీర్పు వెలువడేంత వరకు ఉత్కంఠ తొలగేలా కనిపించడం లేదనే చెప్పాలి.

# సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజ్ పనుల నిధులు మంజూరు చేయండి

## -మంత్రి బాబు శ్రీధర్ బాబు కు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి విన్నపం



**మంథని, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలోని పలు ప్రధాన జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో సీసీ రోడ్డు నిర్మాణం, సైడ్ డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు, మంథని రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప ఆలయం దత్తగుడి నుండి సిఆర్ కే కాంప్లెక్స్ మీదుగా తమ్మి చెరువు కట్ట వరకు అలాగే సిఆర్ కే కాంప్లెక్స్ నుండి ఎరుకల గూడెం హనుమాన్ దేవాలయం వరకు రోడ్డు పూర్తిగా చెడిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేవాలయాలకు వెళ్లే భక్తులు, అలాగే జనసంచారం అధికంగా ఉండే ఈ ప్రాంతాల్లోని రోడ్ల మరమ్మతుకు డ్రైనేజీల నిర్మాణానికి సహకరించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయమే వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఇందుకు సంబంధించిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంథని ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పుడు మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించే మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా సురేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం




**ముస్తాబాద్ :అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమన్ని బుధవారం నిర్వహించారు, సిడిపిఓ ఉమారాణి,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది పోషణ మాసం అని. ఇందులో భాగంగా గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, 0-5 సం పిల్లలని బరువు తీయడం వారిలో , పిల్లలను గుర్తించడం, 3-6 సం పిల్లలకి ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంజలి, అరవింద, అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

# గురుకుల టీచర్ల పెండింగ్ జీతాలు చెల్లించాలి

## ప్రిన్సిపాల్ కి వినతిపత్రం అందజేసిన టీచర్లు



**జమ్మికుంట,అక్టోబర్08 ( ప్రజాజ్యోతి ):** హుజూరాబాద్ మండలంలోని తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ( బాలికలు) లో పని చేస్తున్న పార్ట్ టైం అవుట్సోర్సింగ్ టీచర్లకు గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలంలోని గంద్రపల్లిలో నిర్వహిస్తున్న హుజురాబాద్ కి చెందిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ( బాలికల) లో పనిచేసే పార్ట్ టైం అవుట్సోర్సింగ్ టీచర్లు బుధవారం తమ ప్రిన్సిపాల్ ఇందిరా కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆహర్నిశలు పనిచేస్తూ రాత్రి స్టడీ అవర్స్ కి విధులు నిర్వహించి రాత్రి 9 తరువాత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఇండ్లకు చేరుకుంటున్నామని అయినప్పటికి మూడు నెలల జీతాలు రాక కుటుంబ పోషణ కష్టతరమవుతుందని, పెరిగిన నిత్యవసర ఖర్చుల దృష్ట్యా పభుత్వం వెంటనే స్పందించి జీతాలను సకాలంలో విడుదల చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీచర్లు నర్మదా, నిరోషా, స్వప్న, ప్రశాంతి, లక్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దళారులకు అమ్ముతున్న రైతులు



**ముస్తాబాద: అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి ):** వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయలేక పోవడంతో రైతులు మండలంలో దళారులను ఆశ్రమించి వడ్లను అమ్ముతున్నారు. ఓ పక్క వర్షాలు కురవడం వలన ఇబ్బందులకు గురైతున్న రైతన్నలు రైస్ మిల్ లో అమ్ముతున్న రైతులు తక్కువ రేటుకు వడ్లను అమ్ముతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అమ్ముకున్నట్లు రైతులు చెప్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటివరకు కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేకపోయారు. ధాన్యం నిలువ చేయడానికి కూడా కాళీ స్థలం లేక ఇబ్బందుల గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు వరి కోతలు కోసి బాగా పదిహేను రోజులు అవుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్టు వర్ణిస్తున్నారు రైతులు అంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చర్య తీసుకునిమండలంలో అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాల స్థలాలు శుభ్రం చేసి ధాన్యం నిలువ చేసే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

# మాదిగలకు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి



**ముస్తాబాద్ :అక్టోబర్ 8:** ( ప్రజా జ్యోతి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అని కనీస జ్ఞానం లేకుండా సోయి మరిచిపోయి ఆవేశంతో ఊగిపోతూ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన ముస్తాబాద్ మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు కొమ్మెట రాజన్న మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా దళితులనే గౌరవం లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ,మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్, బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్తాబాద్ మండల ఎంఆర్పిఎస్,నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి చెప్పకుంటే పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు డబ్బులు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని కోరారు.

# సీజేఐ పై దాడి అమానుషం

**సమతా సైనిక దళ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 8 :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ. భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐగవాయిపై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని సమతా సైనిక దళ్ డిమాండ్ చేస్తోందన్నారు.సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టుప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, దేశప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపైజరిగిన దాడి అని తెలిపారు. ఈ ఘటన వెనుకహిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగాకనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచిపోషిస్తోందని ఆరోపించారు. సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే బీజేపీకిసిగ్గుచేటని తెలిపారు. జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని, ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు. ఈ దాడులు కేవలం జస్టిస్ గవాయ్ పైన మాత్రమే కాదు, భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారని, ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.



# సమాజ సేవే వ్యక్తిత్వానికి పునాది

**- లయన్ గంట వెంకటరమణ రెడ్డి**

**రామగిరి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**సమాజ సేవే వ్యక్తిత్వానికి పునాది అని లయన్ గంట వెంకట రమణ రెడ్డి అన్నారు. వ్యక్తిగత సేవ కార్యక్రమ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ 320జి గవర్నర్ లయన్ కోదండరాం సింహరాజు పిలుపు మేరకు బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో నిరుపేద మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి చేసే సేవలు మన వ్యక్తిత్వానికి పునాదులవుతాయి. లయన్స్ క్లబ్‌లు వీ సర్వ్ అనే నినాదంతో ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో, సంఘాల్లో మార్పులు తీసుకురావడం లయన్స్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత సహాయం తోటి మనుషులకు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎల్సీఐఎఫ్ కోఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, ఆది అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాల కు పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 8**:కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊసన్న పల్లె పెగడపల్లి మంగపేట్ రవి తన గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బుధవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట ముసుకు మధుకర్ బద్రి బాలే శివప్రసాద్ అనుముల రాజిరెడ్డి ముసుకు రాజ్ కుమార్ ఆవుల తిరుపతి ముసుకు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని-మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

**-హాజరైన కలెక్టర్ ఎం. హరిత**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 08: (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఎం. హరిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నేడు (గురువారం ఈ నెల 9వ తేదీన) ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని సూచించారు.నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . ఈ నెల 9 నుంచి 11 వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తామని కలెక్టర్ ఎం. హరిత తెలిపారు.జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ ఇస్తామని వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఆర్ఓలు, ఏఆర్ఓలకు ఇప్పటికే శిక్షణ పూర్తి అయిందని, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.మండల స్థాయి ఎంసీసీ నోడల్ అధికారులను, జోనల్ స్థాయి అధికారులను, ఎఫ్ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీమ్ లను నియమించి, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు బోయినపల్లి జడ్పీటీసీ స్థానం, 11 ఎంపీటీసీస్థానాలు,చందుర్తి జడ్పీటీసీ స్థానం,10 ఎంపీటీసీ స్థానాలు, రుద్రంగి జడ్పీటీసీ స్థానం, 5 ఎంపీటీసీ స్థానాలు, వేములవాడ అర్బన్ జడ్పీటీసీ స్థానం, 6 ఎంపీటీసీ స్థానాలు వేములవాడ రూరల్ జడ్పీటీసీ స్థానం, 7 ఎంపీటీసీ స్థానాలు కోనరావుపేట జడ్పీటీసీ స్థానం, 12 ఎంపీటీసీ స్థానాలు, ఇల్లంతకుంట జడ్పీటీసీ స్థానం, 14 ఎంపీటీసీ స్థానాలు మొత్తం ఏడు జడ్పీటీసీ స్థానాలకు, 65 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సిఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తులకు దర్శనాలు కల్పించాలి




**కోనరావుపేట: అక్టోబర్.08(ప్రజా జ్యోతి):** రాజన్న ఆలయంలో భక్తులకు దర్శనాలు కల్పించాలని కోనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృధి చేయాలని అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అడ్డుపడదని అభివృధి పేరీట ఆలయాన్ని మాసివేయడం సరిఅయినది కాదని ఈ అభివృధి ఏ ఆగమన శాస్త్రం ప్రకారం జరుగుతుంది అని మీరు చెప్పుతున్నారు ఆ ఆగమన శాస్త్రంలో దర్గా ఉండాలని ఉందా తెలియజేయాలని అన్నారు దర్గాను ఇక్కడ నుండి తోలగించలని అన్నారు లేని పక్షం లో భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తులకు దర్శనం కల్పిస్తామని అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మేంబర్ గొట్టే రామచంద్రం ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ఉపధ్యక్షులు ఎడ్ల సుధాకర్ చింతల పరుశురాం, పురుషోత్తం రావు, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, బొంగు రవి,జెట్టి విజయ్, వికాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఫైబ్రోసిస్ స్కాన్ శిభిరం విజయవంతం

**-డాక్టర్ కె మనోహర్**



**వేములవాడ, అక్టోబర్ 8, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో మనోహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఫైబ్రోసిస్ స్కాన్ శిబిరం విజయవంతం అయినట్లు డాక్టర్ మనోహర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీని ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చుని, ముఖ్యంగా కొవ్వు,కాలేయ వ్యాధి సిర్రోసిస్ మద్యపానం వల్ల వచ్చే కాలేయ సమస్యలు ఊబకాయం క్రానిక్ హెపటైటిస్ బి అండ్ సి, ఇతర కాలేయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, మద్యపానం అలవాటు ఉన్నవారు, ఫ్యాటీ లివర్ సమస్య, ఊబకాయంతో బాధపడుతున్నవారు తప్పక చేయించుకోవాలని, ఈ పరీక్ష పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందని పత్రికల ద్వారా తెలియజేయడంతో టెక్నీషియన్లు ఎం.డి.సిరాజ్ అన్వర్, తరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 120 మంది పేషంట్లు పాల్గొన్నట్లు డాక్టర్ కె మనోహర్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ, వైద్య శిబిరం సక్సెస్ కావడానికి సహకరించిన పాత్రికేయమిత్రులకు, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ

**-ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ -08:** తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్సులు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. వివరాలకుఅధికారికవెబ్‌సైట్‌అనులేదావివరాలకుడి.పి.ఈ.వో.... 8712658814,ఎస్.హెచ్.ఓ.పెద్దపల్లి..8712658817,ఎస్.హెచ్.ఓ రామగుండం... 8712658818,ఎస్.హెచ్.ఓ సుల్తా నాబాద్ 8712658819, ఎస్.హెచ్.ఓ మంథని...8712658820 నెంబర్లలో సంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పర్యవేక్షణ జర్మనీ ప్రతినిధులు

**-రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలతో సమావేశం**



**కోనరావుపేట: అక్టోబర్.08(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామం మంగళ్లపల్లి ఎఫ్ పి ఓ లో బుధవారం జరిగిన అక్రాట్ ప్రాజెక్టు స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జర్మనీ నుండి వచ్చిన ప్రతినిధులు, అలాగే రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు హాజరై రైతులతో చర్చించారు. తెలిపిన వివరాల ప్రకారం ం రైతులు ఆధునిక పద్ధతులు, డిజిటల్ వ్యవసాయం, మట్టి పరీక్షలు, నీటి నిర్వహణ, మరియు పంటల మెరుగుదలపై శాస్త్రవేత్తల సలహాలు ఇచ్చారు. జర్మనీ ప్రతినిధులు వోల్కర్ , మార్టిన్, యాన్ రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సాంకేతిక ఆధారిత వ్యవసాయం (టెక్నాలజీ బేస్డ్ ఫార్మింగ్)ఎలా పంట ఉత్పత్తిని పెంచగలదో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు రైతులకు మట్టి పరీక్ష కిట్లు, మొబైల్ యాప్‌లు ద్వారా పంటల పర్యవేక్షణ, మరియు సేంద్రియ ఎరువుల వినియోగం గురించి వివరించారు. రైతులు ఈ కార్యక్రమంలో సాంకేతిక పద్ధతులను తమ పొలాల్లో అమలు చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కు సంబంధించిన డిజిటల్ వ్యవసాయం - సాధన, అవగాహన మరియు అభ్యాసం తెలుగు ప్రచురణ బుక్ ప్రతిని జర్మనీ బృందం చేతుల మీదుగా విడుదల చేసి ఎఫ్ పి ఓ ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్రమంలో జర్మనీ ఫెడరల్ ఆహార మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖ హెడ్, జర్మనీ ఎంబసీ, న్యూ ఢిల్లీ నుండి వోల్కర్ క్లీమా, మరియు ఫ్రాన్హోఫర్ హెయిన్‌రిచ్ హర్జ్ ఇన్స్టిట్యూట్ (హెచ్ హెచ్ ఐ) బృందం నుండి మార్టిన్ కుంట్జ్, యాన్, అగ్రి హబ్ ఏం డి వేంకటేశ్వర్లు, సీఈఓ విజయ్, ప్రాజెక్ట్ మేనేజర్ ముఖేష్, సేవ్ సంస్థ సీఈవో కృష్ణ , ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, స్టార్టప్ కంపెనీ అధికారులు మరియు మామిడిపల్లి ఎఫ్ పి ఓ రైతులు, నాగారం ఎఫ్ పి ఓ రైతులు, కోనరావుపేట ఫిషర్ రైతులు, రామయ్యపేట శ్రీరాములపల్లి రైతులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి, అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):** ఈనెల రెండవ వారంలో నిజామాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో (అండర్ 17) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జట్టుకు చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు) విద్యార్థులు కే. సౌమ్య ,పి. కాశీవిశ్వనాథ్ లు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె .కృష్ణ తెలిపారు. గత నెలలో జగిత్యాల లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి తైక్వాండో పోటీలో ఏ. సౌమ్య(40%న్రైష్ర%) ,పి. కాశీ విశ్వనాథ్ ( 45%న్రైష్ర% కేటగిరి)విభాగంలో గోల్డ్ మెడల్ లు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా చక్కటి ప్రతిభ కనపరచాలని ఆకాంక్షించారు. కరాటే కు సంబంధించిన ఈ క్రీడల్లో ముఖ్యంగా విద్యార్థినిలు ఎక్కువగా పాల్గొనడం వల్ల ఆత్మరక్షణ తోపాటు ఆత్మస్థైర్యం పెంపొందించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను,తైక్వాండో జిల్లా సెక్రెటరీ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

**గ్రేడ్ ఏ రకానికి రూ.2389 కామన్ రకానికి రూ.2369**

**ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**రాజన్నసిరిసిల్ల, అక్టోబర్ -08 (ప్రజా జ్యోతి ):** వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025-26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 నిర్ణయించిదని వెల్లడించారు. ధాన్యం సేకరణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కీలకమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన ధాన్యానికి టోకెన్లు జారీ చేసి, రైతుల నుంచి సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలో రైతుల భూమి సర్వే నంబర్, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? బ్యాంక్ ఖాతా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యం తరలింపు, దించుకోవడంలో ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభం:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, ఐకేపీ ఆధ్వర్యంలో 144, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు డిజిటల్ కాలిపర్స్, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గన్ని సంచులు, ధాన్యం తరలింపు, రైస్ మిల్లుల్లో ధాన్యం దించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని కోరారు. సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీపీఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి ):** మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం తన హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జి) రాధిక జైస్వాల్ గారు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు శ్రీ.డా.ప్రవీణ్, ఎస్సై శ్రీ.రాహుల్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.పద్మావతి మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీవన్ ను సందర్శించిన రైల్వే అధికారులు



**గోదావరిఖని , అక్టోబర్ 8(ప్రజా జ్యోతి):** సెంట్రల్ కోల్ మినిస్ట్రీకి సంబధించిన రైల్వే ఉన్నతాధికారులు పాండే సౌత్ సెంట్రల్ రైల్వే పి సి సి ఎం శిపాలి కుమారి,సీనియర్ డి.సి.యం,సౌత్ సెంట్రల్ రైల్వే అక్షయ్ పాటి,ఏ.వోరామగగుండందేవేందర్ సి.ఐ రామగుండం,మునిరం మీనా యస్.యం.ఆర్ రైల్వే ఉన్నతాధికారులు జిడీకే సి.యస్.పి ని సందర్శించారు.ఆర్జీ1 జియంలలిత్ కుమార్ వారికి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిడీకే సి యస్.పిలో బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకత బొగ్గు రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు.కంట్రోల్ రూములో వ్యాగన్ లోడింగ్ సిస్టం,వ్యాగన్ వే బ్రిడ్జి ఇక్కడి పని ప్రదేశాలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు మెయిన్టేనన్స్ పనులు చేసుకుంటూ బ్రేక్ డౌన్ లు జరగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి నిర్దేశించిన లక్ష్య సాధనకు సంబధించిన బొగ్గు రవాణా చేయాలని తెలిపారు.జీడికే 5ఉపరితల గనికి సంబందించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్ లనుపరిశీలించారు.డంప్‌యార్డు ,క్వారీలను పరిశీలించారు.బొగ్గు తీసే క్రమంలో రక్షణ పట్ల తీసుకోవాల్సిన చర్యలు,యంత్రాల పని తీరుపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమోహన్,ఓసి 5ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్,డిజియం పారేస్ట్ కర్ణ,మేనేజర్ అనిల్ గబాలే,సర్వే అధికారి చంద్రమౌళి,సెక్యూరిటి అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

# భాగిర్తిపేట గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా మెరుగు బాపన్న

## గౌడ సంఘం ఉపాధ్యక్షుడుగా ఆకుల శ్రీనివాస్



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** జయశంకర్‌భూపాలపల్లిజిల్లా రేగొండమండలంలోని భాగిర్తిపేట గ్రామగౌడసంఘంనూతనకమిటీబుధవారం ఎన్నికైంది.భాగిర్తిపేట గ్రామంలోనిఎల్లమ్మగుడిప్రాంగణంలోగౌడకులస్తులుసమావేశమైన ూతనకమిటీనిఎన్నుకున్నారు.నూతనఅధ్యక్షుడుగామెరుగుబాపన్న, ఉపాధ్యక్షుడుగాఆకులశ్రీనివాస్,కార్యదర్శిగాబొనగాని తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా శ్రీపతి భిక్షపతి (చిన్న),మాటూరి తిరుపతి, బుర్ర రవి, శ్రీపతి రాజు, శ్రీపతి సదయ్య, శ్రీపతి మొగిలి.ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఐక్యత, అభివృద్ధి, సామాజిక సేవ దిశగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో గౌడ కులస్తులు,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆహార పరిశుభ్రత ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## -హోటళ్ల యజమానులను హెచ్చరించిన ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** ఆహార పరిశుభ్రతను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి సునీల్ కుమార్ హోటల్ యజమానులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆహార పరిరక్షణ విభాగం అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న వివిధ రకాల హోటళ్ల పైన ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆహార పరిశుభ్రతను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఆహార పరిశుభ్రత ను ఉల్లంఘించితే కఠిన చర్యలు తీసుకుంటామని, హోటళ్ల యజమానులను ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్ హెచ్చరించారు. హోటళ్ల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, హ్యాండ్ బ్లౌసేస్ వాడాలని సూచించారు. ఈ సందర్భంగా 12ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, హోటల్ లను తనిఖీ చేసి 13వేల రూపాయలు జరిమానాలు విధించారు. ఈ తనిఖీలో జిల్లా ఆహార పరిరక్షణ అధికారి తో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులి శేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు



**చెన్నారావుపేట అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే దొంతి ని చెన్నారావుపేట కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమార స్వామి బొంత శ్రీను ప్రతాప్ రెడ్డి మారెల్లి కుమార స్వామి కుండే సదా శివుడు తదితరులు పాల్గొన్నారు.

# పార మెడికల్ డిప్లమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు 2025 -26 విద్యా సంవత్సరానికి గాను రెండు సంవత్సరముల పారామెడికల్ డిప్లమా కోర్స్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి బుధవారం తెలిపారు. జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్ (డి.ఎం.ఐ.టి.), డిప్లమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్స్ (డి. ఓ. ఏ.) కోర్సులకు ఇంటర్ లో బైపిసి ఎంపీసీ చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నా మన్నారు. ఒకవేళ బైపిసి, ఎంపీసీ విద్యార్థులు లేనియెడల ఇంటర్ విద్య గల ఇతర సమాన అర్హత గల కోర్సు చేసిన వారి నుండి కూడా దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారుపారమెడికల్‌వెబ్సైట్%ఝఝ్.స్త్రజూఎవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీ జ.ఉఅ%. ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# అత్యవసర సేవలకు ముందుండాలి

## - జిల్లా మేనేజర్ రాజు నాయక్



**మహాముత్తారం,అక్టోబర్ 8. ప్రజాజ్యోతి:**మండల కేంద్రంలో ఉన్నటువంటి అత్యవసర సేవల 108 అంబులెన్స్ ను భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు.అందులో ఉన్నటువంటి రికార్డ్స్ ని మరియు మెడికల్ స్టాక్ వెహికల్ కండిషన్ పరిశీలించారు.అత్యవసర సేవల కొరకు మెడిసిన్స్ ఎల్లపుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులకు ఎలా ట్రీట్మెంట్ ఇవ్వాలో సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర సేవల కోసం వచ్చే కాల్స్ కు సకాలంలో స్పందించి అందుబాటులో ఉన్న హాస్పిటల్ కి తొందరగా చేర్చాలని సూచించారు.

# రాయపర్తి మండల ఎంపీటీసీ/ జెడ్పీటిసి నామినేషన్ల స్వీకరణ షెడ్యూల్ విడుదల

## -ఎంపీడీవో జి .కిషన్

**రాయపర్తి అక్టోబర్ 8 ప్రజా జ్యోతి:** నేటి నుండి రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం లో రెండవ సాధారణ ఎన్నికలు 2025 జడ్పిటిసి/ఎంపీటీసీ ఎన్నికలు మొదటి విడతలో భాగంగా ఎంపీటీసీల నామినేషన్లు ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీకరించబడును అని మండల పరిషత్ అభివృద్ధి జి . కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఎంపీటీసీ స్థానాలు 1 జెడ్పీటిసి స్థానానికి నామినేషన్ ల స్వీకరణ కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ లో ఏర్పాటు చేయనైనది అని అన్నారు.